ఈ వే బిల్లుతో వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తెచ్చిన నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని చూస్తున్న ఈ వే బిల్లు వల్ల బంగారు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కలిసి ఈ వే బిల్లు అంశంపై వినతి పత్రం అందజేశారు. ఈ వే బిల్లు ప్రవేశపెడితే ప్రాక్టికల్ గా పలు సమస్యలు వస్తాయని చెప్పారు. అధికవిలువైన సరుకుల తరలింపులో భద్రతా సమస్యలు వస్తాయని చెప్పారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఈవే బిల్ పోర్టల్‌లో సున్నితమైన సరుకు వివరాలను బహిర్గతం చేయడం వలన అధికవిలువైన వస్తువులు దోపిడీకి గురయ్యే వీలుందన్నారు. ఇది ప్రాణాలకు, వాణిజ్యానికి ప్రమాదం కలిగిస్తుందని చెప్పారు. ఈ రంగం ఎక్కువగా చిన్న, అసంఘటిత, తరచుగా చదువురాని ఉద్యోగ కార్మికులపై ఆధారపడి ఉంటుందనీ, వారు తరచుగా వస్తువుల తరలింపు కోసం ఇవే బిల్లులను రూపొందించడంలో గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటారన్నారు. బహుళమోడల్ రవాణా మార్గాల ద్వారా (రోడ్డు, రైలు, స్థానిక రవాణా) వస్తువుల రవాణా జరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక మోలిక సదుపాయాలు లేని సాంప్రదాయ క్యారియర్‌లకు ఈ వే బిల్లు యొక్క నిజసమయ నవీకరణ అసాధ్యమన్నారు. కాబట్టి ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ వే బిల్లు అమలు ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీ నీ కలిసిన వారిలో నెల్లూరు బులియన్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతి లాల్ జైన్, కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సత్యం, ఆంజనేయులు, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు

400 సంవత్సరాల చరిత్ర కలిగిన మహోన్నత గల మసీదు ఇది

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త-వైద్యం : యావత్ ప్రపంచం సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రపంచశాంతి నెలకొనాలని ప్రార్థించాం. షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్. నెల్లూరు నగరంలోని చిన్న బజారు వద్ద గల అబ్బాస్ అలీ ఖాన్ మసీదులో జరుగు ఇఫ్తార్ విందు లో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 400 సంవత్సరాల చరిత్ర కలిగిన మహోన్నత గల మసీదు ఇది అని తెలిపారు. మసీదు కోసం అనేక ఆస్తులు వక్ఫ్ చేయడం జరిగిందని దీనికి అనేక ఆస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. నూతనంగా కమిటీని నియమించామని ఉన్న ఆస్తులు కాపాడాల్సిన బాధ్యత కమిటీపై ఉందని ఒక బోర్డు నుంచి కావాల్సిన అంత సపోర్టు ఇస్తామని తెలిపారు. ప్రేమ శాంతి ధాతృత్వం తో రంజాన్ పండుగ జరుగుతుందని పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవాలనేదే పండగ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. కుల మతాలకతీతంగా యావత్ ప్రపంచం సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రపంచశాంతి నెలకొనాలని ప్రార్థించామని తెలిపారు. రంజాన్ మాసంలో రాష్ట్ర శ్రేయస్సు కోసం అల్లాహ్ దగ్గర అందరూ ప్రార్థించాలని అన్నారు. కార్యక్రమంలో కరిముల్లా, సాబీర్ ఖాన్, సమీ హుసేని, మదీనా వాచ్ ఇంతియాజ్, రియాజ్, అన్వర్, హయాద్ బాబా, పాషా మొహిదీన్, కాలేశా, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి పుష్పయాగం

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటే శ్వరస్వామి వారి సన్నిధిలో వేడుకగా పుష్పయాగం నిర్వహించారు. పరమళ పుష్పాలు తీసుకొని వచ్చి స్వామి వారికి అభిషేకించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉభయకర్త లుగా ఆదూరు పూర్ణచంద్రరావు, హరిణి కుటుంబసభ్యులు వ్యవహరించారు. పుష్పయాగంలో అర్చకులు పుష్పయాగం యొక్క విశిష్టతన గురించి వివరించారు. తిరుమల కొండపైన వికసించిన ప్రతి పుష్పం, స్వామి వారి సన్నిధానినికి చేరిన ప్రతిపుష్పం తామెంతో పుణ్యం చేసుకున్నామని ఆనందపడుతాయని అన్నారు. అలాగే ఈ పుష్పయాగంలో స్వామి వారి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పుష్పం, ప్రతి ఒక్కరు ఎంతో పుణ్యం చేసుకున్నవారేనని అర్చకులు వివరించారు. నరసింహాచారి, చంద్రస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుష్పయాగం అనంతరం భక్తులకు పుష్పాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

సిఎం రిలీఫ్‌పండ్ పంపిణీలో రాష్ట్రంలో మూడోస్థానం కావలి

53మందికి సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : సిఎం రిలీఫ్‌పండ్ చెక్కుల పంపిణీ విషయంలో రాష్ట్రంలో మూడవ స్థానంలో కావలి నియోజకవర్గం నిలవడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం 53మంది లబ్దిదారులకు 43,20,856 చెక్కులను ఎల్ఓసి కింద 2.40లక్షల సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1385మందికిగానూ 1081మందికి 8,21,26,116రుపాయలు చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన 367మందికి పరిశీలనలో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో సిఎం నారా చంద్రబాబునాయుడు వైద్యానికి పేద్దపీట వేస్తున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంపై ఎమ్మెల్యే విమర్శించారు. హిందువులు పవిత్రంగా భావించే శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ విషయంలో కల్తీ జరిగిందని ఆరోపిసూత ప్రజల మనోభావాలను దెబ్బ తీశారని అన్నారు. వైకాపా అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త -వైద్యం విద్యుత్ భవన్ నందు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నుండి నేరుగా సమస్యలను స్వీకరించి, వాటిని సత్వరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు వినియోగదారులు 0861-2320427 నంబరుకు ఫోన్ చేసి తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేయవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజలకు మంచి చేసేందుకు వైసిపి పార్టీ ముందుంటుంది

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ప్రజలకు మేలు చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేలలా ముందుటుందని కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో నేడు మద్యాహ్నం 3గంటలకు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం, వార్డు నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపి మిథున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఈసి సభ్యులు కాటంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, నియోకవర్గ పరిశీలకులు దనంజయరెడ్డి ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 1550 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 66.983 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 2500, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.070 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

జిల్లాను ప్రగతి పథంలో నిలపండి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- రికార్డు స్థాయిలో ఒకే రోజు 26 మందికి పదోన్నతి కల్పించిన జిల్లా కలెక్టర్

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : సమర్థవంతంగా పనిచేస్తూ జిల్లాను ప్రగతి పథంలో నిలపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న 26 మందికి వివిధ హోదాలో పదోన్నతులు కల్పిస్తూ పదోన్నతుల ప్రొసీడింగ్స్ ప్రొసీడింగ్స్‌ను కలెక్టర్ అందించారు. సీనియర్ అసిస్టెంట్ నుండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా ఎనిమిది మంది, గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి సీనియర్ అసిస్టెంట్ హోదాకు 18 మంది, మొత్తం 26 మంది రెవెన్యూ సిబ్బందికి ఒకే రోజు రికార్డు స్థాయిలో పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. పదోన్నతి అంటే కేవలం హోదా మార్పు మాత్రమే కాదు, బాధ్యతలు కూడా పెరుగుతాయి. ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం మీ ప్రాథమిక కర్తవ్యం. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ, ప్రజా సంబంధిత అంశాల్లో సమయపాలనతో సేవలు అందించాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలి. నిజాయితీ, పారదర్శకత, సేవాభావంతో పనిచేసి శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే కొత్త బాధ్యతల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తున్నానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయకుమార్, ఏవో విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ నుండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి, నియమింపబడిన స్థలం వివరాలు..

తహశీల్దార్ కార్యాలయం, వెంకటాచలంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్. తనుజను తహసీల్దార్ కార్యాలయం, టి.పి గూడూరులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. తహశీల్దార్ కార్యాలయం, ఆత్మకూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె. పెంచలయ్యను తహసీల్దార్ కార్యాలయం, మర్రిపాడులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఆర్‌డీఓ కార్యాలయం, ఆత్మకూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కే. ఫిరోజ్‌ను స్పెషల్ తహసీల్దార్ (ఎల్.ఎ) కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. స్పెషల్ కలెక్టర్ (టి.జి.పి.), నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్‌కే. సైరా భానును స్పెషల్ తహసీల్దార్ (ఎల్.ఎ.), కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, అలాగే తహసీల్దార్ కార్యాలయం, అల్లూరులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. డీఎస్ఓ కార్యాలయం, నెల్లూరులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వై. వంశీ కృష్ణను తహసీల్దార్ కార్యాలయం, అల్లూరు లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి. మోహన రూపను తహసీల్దార్ కార్యాలయం, వింజమూరులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. స్పెషల్ కలెక్టర్ (టి.జి.పి), నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టి. పద్మను తహసీల్దార్ కార్యాలయం, కోవూరులో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(టి.జి.పి.), రాపూర్ వద్ద స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కె. పెంచల బాబును తహసీల్దార్ కార్యాలయం, ఏ.ఎస్.పేటలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. గ్రేడ్-1 గ్రామ రెవెన్యూ అధికారుల నుంచి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి, నియమింపబడిన స్థలం వివరాలు..

- బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చి-3 గ్రామానికి చెందిన బట్టు సుధాకర్‌ను ఆర్‌డీఓ కార్యాలయం, ఆత్మకూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. వెంకటగిరి మండలం బంగారుపేట గ్రామానికి చెందిన బొప్పూరు నాగేంద్ర కుమార్‌ను తిరుపతి జిల్లాకు కేటాయించారు. కొడవలూరు మండలం రెగడిచెలిక గ్రామానికి చెందిన తోట మురళీధర్‌ను తహసీల్దార్ కార్యాలయం, వింజమూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.
- బుచ్చిరెడ్డిపాలెం మండలం మునులపూడి గ్రామానికి చెందిన రఘుపతి రావు కుళ్ళూరును తహసీల్దార్ కార్యాలయం, ఆత్మకూరులో ఈఎస్ఏగా నియమించారు. వాకాడు మండలం నిడిగుర్తి గ్రామానికి చెందిన ఎర్రమత్తు కోటయ్యను తిరుపతి జిల్లాకు కేటాయించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని చెన్నకేశవ నగరకు చెందిన చేవూరు అమరవతిని కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. గూడూరు మండలం మిట్టముక్కూరు గ్రామానికి చెందిన దాసరి హనుమంతయ్యను తహసీల్దార్ కార్యాలయం, మర్రిపాడులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. గూడూరు మండలం వెండోడు గ్రామానికి చెందిన కొతపాటి పుల్లయ్యను తహసీల్దార్ కార్యాలయం, చిల్లకూరు మండలంలో నియమించారు. చెన్నూరు-II గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడు కరణంను ఆర్‌డీఓ కార్యాలయం, గూడూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. వాకాడు మండలం పుదిరాయదొరువు గ్రామానికి చెందిన అరికట్ల సురేంద్రను తిరుపతి జిల్లాకు కేటాయించారు. మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన కాంచి చంద్రశేఖర్‌ను ఎస్‌డీసీ (టి.జి.పి.) కార్యాలయం, రాపూరు, నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. గూడూరు మండలం చెన్నూరు-II గ్రామానికి చెందిన వరిగొండ సురేంద్రనాథ్‌ను తిరుపతి జిల్లాకు కేటాయించారు. టి.పి. గూడూరు మండలం వరకవిపూడి గ్రామానికి చెందిన యేతూరు మధన్ మోహన్ రెడ్డిని తహసీల్దార్ కార్యాలయం, దుత్తలూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. రాపూరు మండలం సంక్రాంతిపల్లి గ్రామానికి చెందిన కన్నేదారి రవిశేఖర్‌ను చేజర్ల మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామానికి చెందిన కాకుటూరు శ్రీహరిని కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామానికి చెందిన పులి దొరసనమ్మను ఎస్‌డీసీ ఎస్ఎస్‌పి, ఆత్మకూరు లో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. కలువోయ మండలం కలువోయ-2 గ్రామానికి చెందిన చలమచర్ల సునయనను తహసీల్దార్ కార్యాలయం, కలువోయలోనే సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఇచ్చారు. చిట్టమూరు మండలం చిల్లమూరు గ్రామానికి చెందిన వీఆర్ఓను కలెక్టర్ కార్యాలయం, నెల్లూరులో సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు.

నిఘా నీడలో నేటినుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ

- పరీక్షల నిర్వహణకు 81 కేంద్రాల ఏర్పాటు - పాల్గొననున్న 53404 మంది విద్యార్థులు
- సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్ఐఓ వరప్రసాద్‌రావు

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త-విద్య : నేటి నుండి జిల్లా వ్యాప్తంగా 81 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగు ఈ పరీక్షల్లో ప్రదమ సంవత్సరం విద్యార్థులు జనరల్, ఒకేషనల్ కలిపి 26935మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్, ఒకేషనల్ కలిపి 25334మంది మొత్తంగా 53404మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అన్నీ పరీక్షా కేంద్రాలతోపాటూ జిల్లాలోని సమస్యాత్మకంగా గుర్తించిన 12 కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటుతోపాటూ లైవ్‌స్ట్రీమింగ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే అవాంచనీయ సంఘనటను జరుగకుండా పోలీసుశాఖ పరీక్షలు జరిగే అన్నీ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అములు చేయనుంది. పరీక్షలను మరింత పారధర్శకంగా నిర్వహించేదుకు 14మంది సిట్టింగ్‌స్క్వాడ్ బృందాలు, 6 మంది ఫ్లైయింగ్‌స్క్వాడ్ భృందాలను ఏర్పాటుచేశారు. పరీక్షలకు సంబందించి జిల్లాలో 17 కస్టోడియన్ పాయింట్స్‌ను ఏర్పాటుచేసి పోలీసుల పహరాలో వాటిని పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు ఎదురైయ్యే సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ఆర్ఐఓ కార్యాలయంలో కంట్రోల్ రూం నెంబర్ 0861=2320312ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే కేంద్రాలను ఆదివారం ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) టి.వరప్రసాద్‌రావు పరిశీలించారు. నగరంలోని డికే జూనియర్ కళాశాల, మాగుంట అలేవుట్, శ్రీచైతన్య, విశ్వసాయి వంటి పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి నుండి జరుగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్నీచర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో పవర్‌కట్ లేకుండా విద్యుత్‌శాఖతో, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుశాఖతో, అత్యవసర వైద్య సదుపాయం కోసం వైద్యశాఖతో, మంచినీరు, పరిశుభ్రత కోసం కార్పోరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థుల హాల్ టిక్కెట్స్ పంపిణీ చేయటం పూర్తి అయిందని, ఇంకా ఎవరికైనా హాల్ టిక్కెట్ ఇవ్వకుండా విద్యాసంస్థలు ఇబ్బందులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విద్యార్థులు వారివారి హాల్ టిక్కెట్స్‌ను ఆన్‌లైన్‌నుండి మన మిత్ర వాట్స్‌అప్ యాప్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వాటిపై ఎటువంటి సంతకాలు అవసరం లేదన్నారు. అలాగే పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు సమస్యలు తలెత్తితే తమ కంట్రోల్ రూం కు కాల్‌చేయ్యాలని కోరారు. పరీక్షల నిర్వహణ కోసం 1168మంది ఇన్విజిలేటర్లను వినియోగించుకోనున్నామని, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ వంటి వారు నిత్యం విధుల్లో ఉంటారన్నారు. విద్యార్థులు ప్రశాతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని, పరీక్షల నిర్వహణలో అవకతవకలను ప్పాలడితే క్రిమినల్ కేసులు బనాయిస్తామన్నారు. బోర్డు నిభందనలను తప్పక పాటించాలని కోరారు. అలాగే ఆర్ఐఓ కార్యలయంలో సోమవారం పరీక్షల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ బివిక్రష్ణారెడ్డి, మధుబాబు, డిఇసి సభ్యులు మధుబాబు, సికిందర్, మునిరాజా, తదితరులు పాల్గొన్నారు.

టెక్స్పేర్ వంటి సంస్థలు కావలిలో ప్రారంభం సంతోషకరం

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : టెక్ స్పేర్ వంటి సంస్థలు కావలిలో ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక జీడికాంప్లెక్స్‌లో టెక్స్పేర్ ఐటి, నాన్ ఐటి ట్రైనింగ్ ఇన్‌స్ట్యూటూట్‌ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసంస్థ ప్రతినిధి తాత ప్రభాకర్, మిత్రులతో ఘనస్వాగతం పలికి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువతకు విద్యతో పాటు నైపుణ్యాలు అత్యంత అవసరమని తెలిపారు. సరైన శిక్షణ పొందిన వారికి మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. టెక్స్పేర్ సంస్థ అధునిక సాంకేతిక పరిజ్ఞానం పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కోర్సులు ప్రాక్టికల్ లెర్నింగ్ పద్దతులతో ముందుకు రావడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలు కోసం పూర్తి సాయం అందిస్తుందన్నారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఇది ఒక అరుదైన అవకాశం అన్నారు. తమ ప్రతిభను మెరుగుపరుచరుకొని సర్టిఫికెషన్‌తో పాటు సరైన మార్గదర్శకత్వం పొందితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

మైనింగ్ టిప్పర్ మృత్యుఉచ్చు

- ఇద్దరు యువకులు దుర్మరణం - నడిరోడ్డుపై నిలిపిన కంకర టిప్పర్‌ను ఢీకొన్న బైక్
- ఏఎంఆర్ సిండికేట్ నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదం ? - అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల్లో ఆగ్రహం

సైదాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురంలో మైనింగ్ టిప్పర్ల నిర్లక్ష్యంతో మరోసారి ప్రాణాంతకంగా మారింది. సైదాపురం-రాపూరు ప్రధాన రహదారిలోని జగనన్న కాలనీ సమీపంలో చిమ్మచీకట్లో నడిరోడ్డుపై నిలిపివేసిన కంకర లోడుతో ఉన్న టిప్పర్‌ను ద్విచక్రవాహనం ఢీకొనడంతో చాగణం గ్రామానికి చెందిన బంకాపూరి సుబ్రహ్మణ్యం కుమారుడు బంకాపూరి శశి(18), తోట కూర చెంచురత్నం కుమారుడు సంతోష్(22)అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే శనివారం రాత్రి దుర్మ రణం చెందారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రాపూరు సీఐ సత్యనారాయణ, సైదాపురం ఎస్సై కాంతికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా విషాధాన్ని మిగల్చడమే కాకుండా మైనింగ్ సిండికేట్ కార్యకలాపా లపై ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీసింది.

ఏఎంఆర్ సిండికేట్ వ్యక్తుల వాగ్వాదం రోడ్డు మధ్యలో టిప్పర్ స్థానికుల కథనం మేరకు రాపూ

కోలహలంగా బిసి బాలికల హాస్టల్‌లో పేర్‌వెల్‌పార్టీ

పదోతరగతిలో ఉత్తమ ఫలితాల కోసం కృషి : ఎబిసి డబ్ల్యూ కృష్ణయ్య

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం బిసి బాలికల వసతి గృహంలో బాలికలు స్వచ్ఛంధంగా పేర్‌వెల్‌పార్టీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమాధికారిణి లక్ష్మీ నేతృ త్వంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆత్మకూరు ఎబిసిడబ్ల్యూ కృష్ణయ్య పాల్గొన్నారు. మొదట సరస్వతీ పూజ నిర్వహించారు. పేర్‌వెవెల్ పార్టీతోపాటు,పేరెంట్స్ మీటింగ్ కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా డిబిసి వెంకటలక్ష్మీ సూచనల మేరకు పదో తరగతి విద్యార్థులపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు కోలహలంగా డ్యాన్స్‌లు చేశారు. పదోతరగతి విద్యార్థులకు మిగిలిన విద్యార్థులు వీడ్కోలు పలికారు. పదోతరగతి పరీక్షలలో మంచి మార్కులు తీసుకొని రావాలని సంక్షేమాధికారిణి విద్యార్థులను దీవించారు.ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులు వార్డన్ లక్ష్మీని శాలువాలతో సన్మానించారు.విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటలెక్చువల్ ఫోరం సెక్రటరీగా నరమాల వెంకటరమణయ్య

కోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీలో పలువురికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నెల్లూరు జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం సెక్రటరీగా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎన్‌డిసిసిబి మాజీ డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్యను నియమించారు. ఆయన తన నివాసంలో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ తనను ఇంటలెక్చువల్ ఫోరం (మేధావుల సంఘం) ప్రతినిధిగా నియమించినందుకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, వెంకటగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుడు రమణయ్య పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ కలిగిన నేతగా ఉంటున్నారు. పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించినా చురుగ్గా పాల్గొంటారనే పేరుంది. 2019 నుంచి 2024 వరకు సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్‌గా ప్రజలకు సేవలు అందించారు. తనకు ఇచ్చిన పదవికి మరింత బాధ్యతగా సేవలందిస్తానని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల్లో మంచి అభ్యర్థికి పట్టం కట్టాలి

కోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కేశవరం పంచాయతీలో మంచి అభ్యర్థిని గెలిపించుకుందామని చిట్టేడు సొసైటీ ఛైర్మన్ చాపల శ్రీనివాసులు చెప్పారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో గెలిచిన నాయకులు దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు ఎన్నో చేశారని ఆరోపించారు. ఈసారి ప్రజల అభీష్టం మేరకు మంచి వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. అధికార పార్టీలో మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని చెప్పారు.

అన్నారెడ్డిపాళెం బిసి బాలుర హాస్టల్‌లో పేరెంట్స్ మీటింగ్

సంగం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం బిసి బాలుర వసతి గృహంలో వార్డన్ శివకుమార్ పేరెంట్స్ మీటింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. జిల్లా అధికారిణి వెంకటలక్ష్మీ, ఆత్మకూరు ఎబిసి డబ్ల్యూ కృష్ణయ్య సూచనల మేరకు విద్యార్థులకు మెను సక్రమంగా పెడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏదైనా సమస్యలుఉంటే చెప్పాలని కోరగా తల్లిదండ్రులు ఏమి లేవని ,సంతృప్తికరంగా ఉందని అన్నారు. పదోతరగతి విద్యార్థులపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు శివకుమార్ తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వస తులు ఏర్పాటు చేస్తుందని తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు వారి ప్రోగ్రస్ తెలుసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీవేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం పొట్టేపాలెంలోని శ్రీనివాసులురెడ్డి ఇంటికి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి వెళ్లి ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శ్రీనివాసులురెడ్డి మృతి తీరని లోటని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం వ్యక్తిగతంగా బాధాకరమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శ్రీనివాసులురెడ్డి చేసిన శ్రమ ఎనలేనిదని అన్నారు. ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్నా, తాము అండగా ఉంటామని చెప్పారు. శ్రీనివాసులురెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, చాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు బలిజ సంఘం సమావేశం

- ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక

పొదలకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త పొదలకూరు పట్టణం సమీపంలో నెల్లూరు రోడ్ లో వున్న ఆకులూరి నారాయణ ఫంక్షన్ హాల్లో ఆదివారం బలిజ సంఘం సమావేశం జరిగింది. తొలుత బలిజల ఆరాధ్యుడు శ్రీకృష్ణ దేవరాయల చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశ్రాంత ఉపాధ్యాయులు కోటేశ్వరరావు నూతన కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. బలిజ సంఘం అధ్యక్షులుగా పట్టణానికి చెందిన మలిశెట్టి శివశంకర్‌ను ఎన్నుకు న్నారు. మండల కమిటీ, పొదలకూరు పట్టణ కమిటీ, సలహా కమిటీ, యూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ప్రతి కమిటీ సభ్యులకు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మా ట్లాడుతూ బలిజలు ఆరికంగా, సామజికంగా, విద్య, ఉద్యోగ రంగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిం చాలన్నారు. అలాగే బలిజల కోసం కమ్యూనిటీ హాలు అవసరం అన్నారు. అలాగే బలిజ పేద విద్యార్థులకు, మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. బలిజల్లో ఐక్యత మెరుగుపడాలన్నారు. ఏ సహా యం కావాలన్నా కమిటీ మెంబెర్స్‌ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా తిరుపతి సప్త స్వర ఈవెంట్స్ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యక్షులు వల్లూరు వెంక టేశ్వర్లు, పోతురాజు రామ్మోహన్, జనకల శ్రీనివాసులు, అక్కిశెట్టి వెంకటరమణ, సుబ్బయ్య, పూల ప్రశాం త్, కార్యదర్శిలు, ఉప కార్యదర్శిలు, కోశాధికారులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, యూత్ కమిటీ మెంబెర్లు, మం డలంలోని బలిజ సోదరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పంతగిరి రాఘయ్యను హత్య చేసిన వారిని అరెస్టు చేయాలి

సైదాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త మైనింగ్ మాఫియా కబంధ హస్తంలోని భూమిని పేద ప్రజ లకు భూ పోరాటంతో సుమారు 76 ఎకరాల ప్రభు త్వ భూమిని పంచాలని పోరాడిన కామ్రేడ్ పంతగిరి రాఘయ్యను 2014లో 22వ తేదీ అత్యంత దారు ణంగా భూస్వాములు, మైనింగ్ యాజమాన్యంతో కలిసి హత్య చేశారని, ఈ హత్యకు కారకులైన వా రిని వెంటనే అరెస్టు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు డీపీ పోలయ్యడిమాండ్ చేశారు. మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామంలో ఉన్న చావతిప్పలోని కామ్రేడ్ పంతగిరి రాఘ య్య భూస్థాపానికి 12వ వర్ధంతి సందర్భంతి అఖిల భారత రైతు కూలి సంఘం అధ్యక్షులు డీపీ పోలయ్య ఆధ్వర్యంలో పూల మాల వేసి ఆదివారం నివాళులర్పించారు.ఐఎఫ్‌టీయు నాయకులు పెంచలయ్య, ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు సుబ్బమ్మ, పాపమ్మ, సునీత, పద్మమ్మ, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

బేబి నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్, క్యాపింగ్ కార్యక్రమం

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : జవహర్‌భారతి నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్ క్యాపింగ్ కార్యక్రమం శనివారం రాత్రి ఎంఎంహాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ దొడ్ల విశాల్ అధ్యక్షత వహించారు. వ్యాధిగ్రస్తులైన రోగులను చిరునవ్వుతో తమ వైద్య సేవలను అందించి ఆయురారోగ్యాగాలతో సాగనంపే వృతి నర్సింగ్ అని విద్యార్థులనుద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ఎంవి.భాస్కర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. నర్సింగ్ వృతి ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రవీన్ మల్టీ స్పెషాలిటి వైద్యశాల అధినేత డాక్టర్ ప్రవీన్ కుమార్, డార్టర్ రిమ్మీ కాంద్ర పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం తమ ఆసుపత్రితో అనుసంధానం ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్య కళాశాల హెడ్‌నర్స్ నారాయణమ్మ, సీనియర్ ఇన్‌చార్స్ నర్స్ కె.ప్రేమకుమారిలు తమ విలువైన సమాచారాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, తాతిరెడ్డి, డాక్టర్ ఆర్.మాల్యాద్రి ఎం.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మనకి బాత్ కార్యక్రమం

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో బిజెపి నాయకులు, విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్రమోడీ మనకి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ జిల్లా బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, గంజం పెంచల ప్రసాద్, రామిశెట్టి కళ్యాణ్, నాగవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార దిశగా మండల సర్వసభ్య సమావేశం

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలలోని పలు సమస్యల పరిష్కార దిశగా మండల సాదారణ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపిడిఓ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపిపి ఆలూరు కొండయ్య అధ్యక్షతన ఎంపిడిఓ రహీం ఆధ్వర్యంలో జరిగింది. మండలస్తాయి అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలిపారు. సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గ్రామ పంచాయితీలకు సంబంధించిన పలు సమస్యలపై అధికారులు దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మరి కొంతమంది అదికారులు గైర్జాజరు కావడంతో ఎంపిడిఓ వివరణ కోరడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవికాలానికి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, వైస్ ఎంపిపిలు పామంజి రాజయ్య, అరగల కవిత, డిప్యూటీ ఎంపిడిఓ సిహెచ్ శ్రీదేవి మండల స్తాయి అదికారులు, పంచాయితీ కార్యదర్శులు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బెజవాడ జగదీష్ కుటుంబాన్ని పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ మాతృమూర్తి బుచ్చిరెడ్డిపాళెం మాజీ ఎంపిపి మంజులమ్మ మృతి చెందడం పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దామరమడుగు గ్రామంలో జగదీష్ మాతృమూర్తి పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిని కోల్పోవడం చాలా బాధకరమని అన్నారు. జదగీష్‌కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వేమిరెడ్డి దంపతులు కాంక్షించారు. జగదీష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. బెజవాడ జగదీష్‌కుటుంబాన్ని పరామర్శించిన వారు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, మోర్ల మురళీ, కె.వి శేషయ్య, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలున్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చు

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : అంకితభావంతో పనిచేస్తే ఉన్నత శిఖరాలు అదిరో హించవచ్చునని స్థానిక ఎంపిడిఓ ముజఫర్ రహీం తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన అభినందనసభ జరిగింది. రూరల్ మండలలోని ఆముదాల దిన్నె పంచాయితీ అబివృద్ధి అదికారిగా పనిచేస్తూ గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర సచివాయలంలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికైన కుట్టుబోయిన శేషసాయి క్రిష్ణఉ పలువురు శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ శేషసాయి క్రిష్ణ విధి నిర్వహణలో మొదటి నుంచి నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. చిన్న వయస్సులోనే గెజిటెడ్ అధికారిగా రావడం యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓలు శ్రీదేవి, శాంతకుమారి, జడ్పిటిసి రాఘవులు, మండల ఏఓ సంద్యారాణి పంచాయితీరాజ్ ఏఈ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సతీష్; వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరుపల్లి టిడ్కో ఇళ్లలో కార్డన్ సర్చ్

- సరైన పత్రాలు లేని 26 బైకులు, 2 ఆటోలు స్వాధీనం

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ పరిధిలోని కల్లూరుపల్లి టిడ్కో హౌసెస్‌లో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో పోలీస్ బృందం ఆదివారం కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలోఅసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ పేర్కొన్నారు. రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆద్వర్యంలో రూరల్ సిఐ వేణు, ఇతర రూరల్ సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 60 మందితో ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 200 ఇళ్ళు తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 26 బైకులు, 2 ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు అనుమానితుల వేలిముద్రల సేకరించారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యమన్నారు. జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు అమలు చేస్తున్నామని, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామన్నారు. కల్లూరుపల్లిలోని టిడ్కో హౌసెస్ ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పోలీసులు శోధించారు. నెల్లూరు పోలీసులు చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు కానీ, డయల్ 112/100 కానీ పోలీసు కంట్రోల్ వాట్సాప్ 9392903413 కు తెలియజేయాలని కోరారు.

బీసీ సింహ గర్జనకు బయల్దేరిన బీసీవై పార్టీ నేతలు

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: గుంటూరులో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ సింహ గర్జన సభకు జిల్లా బీసీవై పార్టీ జిల్లా ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. తొలుత నగరంలోని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు గజ మాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు హైవే నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ ఎదురుగా జరుగుతున్న బీసీ సింహ గర్జనకు నెల్లూరు జిల్లా నుండి వేలాదిమంది తో బయలుదేరినట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కో కన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామనాథం రాజశేఖర్, మార్కాపురం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గూడలిలో రెండు వర్గాల మధ్యవివాదం

కోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : కోట మండలం గూడలి గ్రామంలో రెండు వర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు రెండు వర్గాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. గత కొంత కాలంగా గూడలి కొండ సమీపంలో చర్చిలో అన్యమత ప్రచారం జరుగుతుందని ఒక వర్గం వారు ఉన్నతాధికారులకు పిర్యాదుల సైతం చేశారు. అధికారుల కూడా ఆధిశగా రెండు వర్గాలను పిలిచి మాట్లా డటం జరిగింది, అయితే ఆదివారం కూడా చర్చిలో ప్రార్థనలు జరగడంతో మరో వర్గం వారు అడ్డుకున్నారు. మతం విషయం అయినందన సామరస్యంగా సమస్యను పరిష్కరించుకొవాలని పోలీసులు సూచించారు. ఉన్నతాదికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొవడం జరుగుతుందని పోలీసులు సూచించారు.

శివశక్తుల దివ్య కల్యాణం - వరిగొండలో వైభవోత్సవం

తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండలంలోని వరిగొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో జంగమ సేవా సంఘం ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోడూరు రాజేశ్వరి, చినబాబి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పత్రి బ్రహ్మయ్య స్వామీజీ ఆశీస్సులతో కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది. జిల్లాలోని జంగమ కులస్తులు వేలాదిగా హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.వనభోజన మహోత్సవ గౌరవ అధ్యక్షుడు గంధవల్ల దశరధరామయ్య, కమిటీ జిల్లా చైర్మన్, నెల్లూరు 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్, జిల్లా కార్యదర్శి పంచాక్షరి మల్లయ్య ఆధ్వర్యంలో గోపూజ, పరమశివునికి అభిషేకం, వైద్య శిబిరం, రక్తపరీక్షలు, మందుల పంపిణీ, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, కమిటీ పరిచయ వేదిక, దాతల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు, వనభోజనం, వివాహ పరిచయ వేదిక, చిన్నారులకు బహుమతుల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం నేతలు పౌరసరఫరాల డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కమిటీ సభ్యులు కల్పం రమేష్, ఉద్దండి అమరలింగం, వీరశైవ కళ్యాణమండపం చైర్మన్ పూల శీనయ్య, ముత్యాల పిచ్చయ్య, డాక్టర్ సంజీవ్ కుమార్ దేశాయ్, డాక్టర్ శైలజ ఏకాంబరం, పుల్లూరు వెంకటకృష్ణ, యాగంటి వెంకట సునీల్, డాక్టర్ తెనాలి శ్రీహరి, గంధవల్ల ఉమాశంకర్, సర్వేపల్లి నాగరాజు, పుల్లూరు ప్రసాద్, పంచాక్షరి మురళి, తిరుమలపూడి రాజేష్, ముత్యాల సుధాకర్, గంగపట్నం గురునాథయ్య, ఎస్ ఎస్ నోబెల్ కేర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సుంకు ప్రసాద్, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ వెన్నెల పురిటి, చిన్నారుల వైద్య నిపుణులు, చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సీఈవో సీతారామ నాయుడు, మధు, భవాని, చరణ్, వినాయక్, శబ్నా, యాస్మిన్, చంద్రశేఖర్, తోటపల్లి గూడూరు నేతలు ముత్యాల శ్రీనివాసులు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో దివ్య కళ్యాణోత్సవం విజయవంతంగా ముగిసింది.

బుచ్చి ఎస్‌సి బాలికల హాస్టల్స్‌ని పరిశీలించిన జిల్లా అధికారిణి

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను జిల్లా సాంఘిక సంక్షేమాశాఖ అధికారిణి కె. శోభారాణి ఆఖస్మికంగా తనీఖీ చేశారు. రామకృష్ణానగర్‌లోని హాస్టల్స్‌ను పరిశీలించి విద్యార్థులతో కొద్దిసేపు గడిపారు. విద్యార్థులకు స్వయంగా బోజనం వడ్డించారు. పదోతరగతి విద్యార్థులను ప్రశ్నించారు. ఉత్తమ ఫలితాలు తీసుకోని వచ్చేందుకు కృషి చేయాలని వార్డన్ సంద్యామాదవికి సూచించారు. హాస్టల్‌లో మొక్కలు, విద్యార్థులు శుభ్రంగా ఉండడం చూసి వార్డన్ కాకాణి షకినాని అభినందించారు. అనంతరం సాంఘిక సంక్షేమ కాలేజి హాస్టల్‌ను పరిశీలించిన ఆమె విద్యార్థులను వసతుల గురించి,మెను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సంతృప్తిగా చెప్పడంతో వార్డన్ చందన స్వరూపాని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారిణి శోభారాణి మాట్లాడుతు పదోతరదతిపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.ఆదివారం బుచ్చిలోని సాంఘిక సంక్షేమ బాలిక వసతి గృహాలన్ని ఆమె సుడిగాలి పర్యటన చేశారు. వార్డన్స్‌కి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

సాయి దర్బార్‌లో వేడుకగా శ్రీసాయి సచ్చరితం గ్రంధ పారాయణం

నెల్లూరు,ఫిబ్రవరి22 ప్రభాతవార్త విద్య : ఆదివారం నగరంలోని స్థానిక బాలాజీనగర్ అద్దాల సాయిబాబా మందిరం(శ్రీ సాయి దర్బార్)లో ఉదయం నుండి సాయంత్రం వరకు 108మందితో పవిత్రమైన శ్రీసాయి సచ్చరితముల సంపూర్ణ గ్రధం పారాయనాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం శ్రీసాయి సచ్చరిత్రములకు ప్రత్యేక పూజా కార్యరకమాలు , హారతి లను గావించారు. సచ్చరిత గ్రందాలను సాయినాధుని పాద చెరనాల చెంత ఉంచి ప్రత్యక పూజలు చేశారు. మ

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

కోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : సోమవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు కోట మండలంలోని మూడు కేంద్రాల్లో జరగనున్నాయి. కోటలోని ప్రగతి కళాశాల, ఎస్సీ గురుకుల కళాశాల, విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో పరీక్షలు జరగనున్నాయి. ఆ మేరకు పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీఐ కిషోర్‌బాబు చెప్పారు. ఆయన ఆదివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఆయా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ఈ మూడు కేంద్రాల్లో 1300 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు 15 నిమిషాలు ముందుగానే చేరుకోవాలని ప్రిన్సిపాల్ ఎవిఎల్ సూచించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

ఐదు జాతీయ రహదారులు ఉన్న ఏకైక నియోజకవర్గం 'ఉదయగిరి'

ఉదయగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : భారతదేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఎక్కడా లేని విధంగా ఐదు జాతీయ రహదారులు ఉన్న ఏకైక నియోజకవర్గంగా ఉదయగిరి నియోజకవర్గం చరిత్ర సృష్టించింది. ఉదయగిరి అనగానే గతంలో వజ్రాలు, రత్నాలు కుప్పలు పోసి అమ్మిన సిరి సంపదలు కలిగిన చారిత్రక ప్రాంతంగా గుర్తుకొస్తుంది. వెయ్యిళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాంతం స్వాతంత్ర అనంతరం వలసలకు పేదరికానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పాలకుల కృషి వల్ల అధికారుల చొరువ వల్ల ఐదు జాతీయ రహదారులు నియోజకవర్గం భారతదేశంలో ఎక్కడ లేదు అని మేధావులు అంటున్నారు. మార్కాపురం ఏర్పేడు వరికుంటపాడు దుత్తలూరు మండలాలను కలిపే జాతీయ రహదారి, (ఎన్‌హెచ్ 565) కావలి సీతారామపురం జాతీయ రహదారి, ఎన్‌హెచ్ 567బిజి) సీతారామపురం సింగరాయకొండ జాతీయ రహదారి, (167బి) ఉమ్మడి నియోజకవర్గమైన మర్రిపాడును కలుపుకుంటూ వెళ్లే నెల్లూరు ముంబై జాతీయ రహదారి(ఎన్‌హెచ్ 67) వీటికి తోడు బెంగుళూరు నుంచి పులివెందుల మీదుగా సీతారాంపురం తాకుతూ విజయవాడ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే(ఎన్‌హెచ్ 544జి) ఇన్ని జాతీయ రహదారులు ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలో నుంచి పోవటం విశేషమే అయింది. ఈ జాతీయ రహదారుల నిర్మాణంలో ఇప్పుడిప్పుడే పరిశ్రమలు ఈ ప్రాంతం వైపు చూస్తున్నాయి. దుత్తలూరు మండలంలో తాజాగా రాకెట్ విడిభాగాల తయారీ కర్మాగారం మంజూరు కావడం విశేషం. అటు కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టు దగ్గరగా ఉంటాయి. కావున ప్రభుత్వ భూములు వెసులుబాటులో ఉన్న కారణంగా పరిశ్రమలు ఈ వైపు అడుగులు వేస్తున్నాయి. మరిన్ని పరిశ్రమల రాకతో ఈ ప్రాంతంలో ఉండే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు పరిశ్రమల అవసరాల కోసం నీటి వనరులు కూడా సమకూరుతాయన్న ఆశ నియోజకవర్గ ప్రజల్లో పెరుగుతోంది. ఏదీ ఏమైనా ఐదు జాతీయ రహదారులు కలిగిన ఏకైక నియోజకవర్గంగా ఉదయగిరి నియోజకవర్గం ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించగలిగింది. పర్యాటక కేంద్రంగా కూడా గుర్తింపు పొందితే ఈ ప్రాంతం చరిత్ర పుటల్లో సుస్థిరంగా మిగిలిపోతుందని నియోజకవర్గ ప్రజల అభిప్రాయం.

దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి

వింజమూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : చిన్న పిల్లలకు దోమలు కుట్టకుండా జాగ్రత్తపడి అనారోగ్యం పాలు కాకుండా చూసుకోవాల్సిన అవసరం తల్లి దండ్రులపై ఉందని విశ్రాంత డీఎంఅండ్‌హెచ్‌ఓ కే. మాశిలామణి తెలిపారు. ఆదివారం ప్రపంచ మెదడు వాపు దినోత్సవం సందర్భంగా స్థానిక మాశిలామణి వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు అపోలో హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యాధికారి వివేకానంద రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా మా శిలామణి మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి క్యూలెక్స్ దోమకుట్టడం వలన వస్తుందన్నారు. ఈ దోమ ముందుగా పందులను కుట్టి ఆ తర్వాత పిల్లలను కుట్టడంతో ఈ వ్యాధి సోకుతుందన్నారు. 6 సంవత్సరాల వయసు నుండి సంవత్సరం నుండి 14సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలకు ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి 5 నుండి 12 రోజుల్లోపు బయటపడుతుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలుః మెదడు వాపు వ్యాధి సోకిన వారికి జ్వరం, చలి, మెడ నొప్పులు, వాంతులు కావడం వల్ల తల తిరగడం జరుగుతుందని తెలిపారు. రెండవ దశలో చూపు కోల్పోవడం మనుషులను గుర్తించలేకపోవడం వాంతులు రావడం జరుగుతుందన్నారు. మూడవ దశలో స్పృహతప్పి పడిపోవడం తీవ్రమైన వాంతులకు గురికావడం కొన్ని పరిస్థితులలో చనిపోవడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించి క్రమం తప్పకుండా వ్యాక్సిన్‌లను తీసుకోవాలని తెలిపారు. కావున ఈ వ్యాధి నివారించుకోవడానికి తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పందులను ఊరికి దూరంగా ఉంచాలని తెలియజేశారు. పందుల వలన ముఖ్యంగా ఈ వ్యాధి సోకుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, సీహెచ్ హెప్సిబా, ఎస్ శాలిని, ప్రేమలీల, తిరుమలేష్, సుజిత్, జయరాజ్, రోగులు తదితరులు ఉన్నారు.

రైతులకు భూ సమస్యలు పరిష్కరించాలని సమావేశం

ఉదయగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని పుచ్చలపల్లి సుందరయ్యభవనం నందు సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం భూ సమస్యలపై జిల్లా నాయకులు అజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రైతులకు భూ సమస్యలు అధికమై గడిచిన రీ సర్వే కాలంలో ఒక రైతు భూమి మీద మరొక రైతు పేరులు పడి జాయింట్ ఎల్పీ నెంబర్లు ఏర్పడి రెవెన్యూ అధికాఉల అలసత్వం వలన కొన్ని అసైన్మెంట్ భూములు పూర్తిగా రద్దు కాబడినావి, వన్ బి అడంగల్ రాక రైతు భరోసాలు ప్రభుత్వం ప్రకటించే రైతు సంక్షేమ పథకాలకు రైతులు నోచుకోక పూర్తిగా ఇబ్బందులు పాలవుతున్నారు. అలాగే బ్యాంకులలో రీ షెడ్యూల్ కాకా తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులకు తెలియపరిచినప్పటికి పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికి ఫలితం కనపడలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు ఎదురవు తున్నటువంటి భూ సమస్యల పరిష్కరించాలని రిజిస్ట్రేషన్ అయినటువంటి భూములు కూడా మారకుండా ఉండడం అంటే ప్రభుత్వం రెవెన్యూ అధికారులు రైతులుపట్ల ఏ పట్టి ప్రేమ చూపిస్తుందో అర్థం అవుతుందని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రిలేనిరహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు, ఎస్‌కే నాయబ్, రసూల్, పరదీన్ భాష, ఎం.కామాక్షమ్మ, పచ్చవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గూటూరు శ్రీధర్‌నాయుడుకు మాతృవియోగం

కోవూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్‌నాయుడు మాతృమూర్తి మృతిచెందారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శ్రీధర్‌నాయుడు ఇంటికి వెళ్లి వారి మాతృమూర్తి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తేవాలి

– 170 మందికి పరీక్ష మెటీరియల్ పంపిణీ

కోవూరు ఫిబ్రవరి22ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కోవూరు నియోజకవర్గానికి , ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి మంచిపేరు తీసుకురావాలని కోవూరు సీనియర్ టీడీపీ నేత సాయిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం కోవూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సాయి జయంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని ఈ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 170 మంది విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన ప్యాడ్, పెన్సిల్, పెన్ను, రబ్బర్, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పదవ తరగతి రాస్తున్న విద్యార్థులకు కోవూరు ఎమ్మెల్యే పరీక్ష ఫీజు కట్టి వారిలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. అదేవిధంగా 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు కూడా పంపిణీ చేశారన్నారు. ఇటువంటి వారికి విద్యార్థులు కానుకగా ఉత్తమ ఫలితాలు అందించాలన్నారు. టీడీపీ నేత బెల్లంకొండ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాల విద్యార్థులు గత 4 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, రానున్న పరీక్షల్లో మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాస్థాయి , రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సాయి జయంత్‌రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల మనస్సు గెలుచుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సాయి జయంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను పాటల రూపంలో తెలియజేశారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గురు మహేష్, అనిల్, రాజేష్, హర్ష, దేవేందర్, మల్లికార్జున, ఉపాధ్యాయులు గీతామాధురి, మాధవి, శ్రీలక్ష్మి, తదితరులు ఉన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయండి

బిట్రగుంట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామం నుండి కొండ బిట్రగుంట వరకు, జాతీయ రహదారి మంగమూరు రోడ్డు నుండి కొండ బిట్రగుంట వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రుల సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి భద్రత కరువైంది. దట్టమైన పొదల మధ్య అసాంఘిక కార్యకలాపాలు, చోరీల బెడద వల్ల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కోట్లాది రూపాయలతో దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతుఉండటంతో ఈ మార్గంలో చోరీల బెడద నివారణకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు వీధి దీపాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతో అవసరం అయింది. దీనిపై పాలకులు అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాతలు! ఆదుకోండి

బిట్రగుంట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయతీ కి చెందిన జస్టిస్ ఫ్రాన్సిస్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ప్రమాదకరస్థితి లో నెల్లూరు లోని ప్రైవేట్ వైద్య శాల లో చికిత్స పొందుతున్నారని దాతలు స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే స్పందించి ఆదుకొనేందుకు ముందుకు వస్తున్న దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు .

25 లోగా ఈ క్రాప్, ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలి

బిట్రగుంట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : బోగోలు మండలంలోని రైతులందరూ ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈనెల 25 లోగా ప్రస్తుత బీసీలకు సంబంధించి ఈ క్రాప్ తోపాటు ఫార్మర్ ఐడి కూడా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని శైలజ సూచించారు. రైతులు తమ పంటని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన గిట్టుబాటు ధరకు విక్రయించాలన్న, రైతులకు సంబంధించిన రాయితీలు, సబ్సిడీలు పొందాలన్నా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి పేర్కొన్నారు.

అటహాసంగా రెవెన్యూ క్రీడా సంబరాలు

కొడవలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మండల రెవెన్యూ ఉద్యోగులలో శారీరక దార్ఢ్యాన్ని, ఉత్సాహాన్ని నింపేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. గండవరం జడ్పీ హైస్కూల్ ఆవరణంలో మండల, గ్రామస్థాయి రెవెన్యూ అధికారులకు క్రికెట్ పోటీలు డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ పోటీలు ఉదయం నుండి సాయంకాలం వరకు విశాలమైన వాతావరణంలో కోలాహలంగా సాగింది. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టులకు బహుమతులను సోమవారం అందజేయడం జరుగుతుందని డిప్యూటీ తహశీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు మస్తాన్ బాబు, అశ్విన్, ప్రసన్న, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మ దేవస్థానంలో వైభవంగా మహాకుంభాభిషేకం

దగదర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : దగదర్తి గ్రామంలో వెలసిన పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు ఆలయ జుర్నోదరణ, మహా కుంభాభిషేక మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలేరమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగ శవారం పోలేరమ్మ తల్లి పొంగళ్లు గ్రామోత్సవం జరుగుతాయని ఆలయ ధర్మకర్త వడ్డే వెంకటేశ్వర్లు నాయు డు తెలియజేశారు.

మారితే మీ బతుకులే బాగుపడతాయి

కోవూరు ఫిబ్రవరి22ప్రభాతవార్త : కోవూరు పోలీస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానితులుగా, రౌడీలుగా, కేడీలుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని కోవూరు ఎస్సై ముత్యాలరావు అన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ విధంగా ఉన్నవారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగితే మీ బతుకులే బాగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఫోక్స్ కేసు నిందితుడు మృతి

వెంకటాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

వెంకటాచలం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : నెల్లూరు సెంట్రల్ జైల్లో వోక్స్ కేసు నిందితుడిగా శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి అనారోగ్య కారణంగా తెల్లవారుజామున మృతి చెందాడు. విజయవాడ లోనే భవాని పురానికి చెందిన సుబ్బారావు పది నెలలుగా నెల్లూరు సెంటర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. మృతదేహాన్ని తాసిల్దార్, ఆర్డీవో సమక్షంలో వైద్యులు పంచినామా నిర్వహించారు. జైలు అధికారులు ఫిర్యాదు మేరకు వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో రిక్లోజర్ ఏబి స్విచ్ పనితీరును పరిశీలించిన డైరక్టర్ గురవయ్య

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త –వైద్యం : ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ డైరక్టర్ కే.గురవయ్య నెల్లూరు పట్టణం లోని బీవీ నగర్ సెక్షన్‌లో ఏర్పాటు చేసిన ఆటో రిక్లోజర్ ఏబి స్విచ్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటో రిక్లోజర్ ద్వారా విద్యుత్ సరఫరా విశ్వసనీయత, లోపాల సమయంలో త్వరితగతిన సరఫరా పునరుద్ధరణ, పరికరాల సమర్ధ నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించే దిశగా ఆధునిక సాంకేతిక పరికరాలను సమర్ధంగా వినియోగించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరచడంలో ఇటువంటి పర్యవేక్షణలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్(ఆపరేషన్) నెల్లూరు కే.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ బాలచంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్లెస్స్‌హోమ్ చిన్నారుల మధ్య తహశీల్దార్ జన్మదిన వేడుకలు

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మీకోసం స్వచ్ఛందసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న తహశీల్దార్ పి.శ్రావణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు బ్లెస్స్ హోమ్ చిన్నారుల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వేరు వేరు ప్రాంతాల్లో చదువుకు దూరంగా ఉన్న పేద పిలలలను తన అక్కున చేర్చుకొని వారికి మంచి వసతి కల్పించి విద్యతో పాటు అన్ని నైపుణ్యాలను నేర్పుతూ వారి భవిష్యత్తు కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న మీకోసం సంస్థను కొనియాడారు. ఈ సంస్థలో ఉన్న ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నత స్థాయికి చేరుకొని సంస్థకు మంచిపేరు తేవాలని కోరారు. సంస్థ పౌండర్ దిలీప్‌కుమార్ రాయపాటి మాట్లాడుతూ కావలి ప్రజల మన్ననలు పొందిన శ్రావణ్‌కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన సేవలు ఇలాగే కొనసాగించాలని తద్వారా ఉన్నత పదోన్నతలు పొందాలని ఆశించారు. బ్లెస్స్ హోమ్ చిన్నారుల మధ్య తన పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ చందు, బాషా, ఆవులమంద శ్రీనివాసులు, ప్రేమ్ శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి శేషసాయి కృష్ణకు సత్కారం

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం ఆముదాల దిన్నె పంచాయితీ కార్యదర్శిగా శేషసాయి క్రిష్ణ విదులు నిర్వహిస్తూ గ్రూప్-2లో ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఆదివారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నేతలు పూలమొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. శేషసాయిక్రిష్ణ రానున్న రోజుల్లో మరెంతో ఉన్నత స్థాయి చేరుకోవాలని మనసారా కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంగం నేతలు ఉప్పాల శ్రీనివాసులుగౌడ్, మోర్ల తిరుపతిస్వామి, బలగాని కళ్యాణ చక్రవర్తి, జంపాని రమణయ్య, మోర్ల చెంచయ్య, కుడుమల దాసు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులే కేంద్రంగా నాణ్యమైన విద్యుత్ సేవలు

– డైరక్టర్ కే.గురవయ్య

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త –వైద్యం : విద్యుత్ భవన్‌లో డైరక్టర్ (టెక్నికల్ అండ్‌హెచ్‌ఆర్‌డీ) కే.గురవయ్య కావలి డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, కావలి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కేఎస్ బెనర్జీ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ రవిచంద్ర, రవి కుమార్, ఏఏఓ రామాంజనేయులు, కావలి డివిజన్‌కు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ గురవయ్య మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో, క్షేత్ర స్థాయిలో మరింత దగ్గరగా పని చేయాలని మా చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి, మార్గదర్శకత్వంతో ఈ కార్యక్రమాలు ప్రారంభించబడినట్లు వివరించారు. వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అలాగే క్షేత్ర స్థాయిలో వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కరెంటోళ్ళ జనబాట కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక వినియోగదారుల కోసం ప్రతి నెల మొదటి బుధవారం జిల్లాలో మూడవ బుధవారం కార్పొరేట్ కార్యాలయంలో పారిశ్రామిక వినియోగదారుల సదస్సు నిర్వహిస్తూ వారి సమస్యలను నేరుగా వినేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే, కొత్తగా సోలార్ వినియోగదారులు ఏవైనా సమస్యలు ఎదురైతే 1912 నంబర్‌కు కాల్ చేయవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు అన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. డిపార్టుమెంట్‌కు చెందిన ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఏప్రిల్ 1 లోపల స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసుకోవాలని డైరక్టర్ ఆదేశించారు. అలాగే, ఉద్యోగస్తులు అందరూ ఏప్రిల్ 1 లోపల సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ మీటర్లను ముందుగా మన విద్యుత్ శాఖ ఉద్యోగులే ఏర్పాటు చేసుకుని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డైరక్టర్ తెలిపారు. దీని వల్ల స్మార్ట్ మీటర్లపై ఉన్న అవసర అపోహాలు తొలగిపోయాయని, వినియోగదారుల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సూర్యఘర్ పథకం కింద ఉచిత సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన వినియోగదారులు పూర్తి స్థాయిలో లబ్ది పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. స్మార్ట్ మీటర్ వల్ల వినియోగదారులకు ఎటువంటి నష్టం లేదని స్మార్ట్ మీటర్లపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కనస్ట్రక్షన్ విభాగం ద్వారా జిల్లాలో స్మార్ట్ మీటర్లపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లపై సందేహాలు ఉన్న వినియోగదారులకు చెక్ మీటర్లు ఏర్పాటు చేసి సందేహాలు నివృత్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఆర్‌డీఎస్ఎస్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయని, ఫేజ్2 పనులు కూడా ప్రారంభమై వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా లోఓల్టేజి సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అడిషనల్ లోడ్లను గుర్తించాలని, విద్యుత్ చౌర్యం జరుగుతున్న చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. 33 కేవీ, 11 కేవీ లైన్లను నిరంతరం పెట్రోలింగ్ చేయాలని, చెట్ల కొమ్మలు లైన్లకు తగులుతున్న చోట్ల వెంటనే తొలగించాలని తెలిపారు. వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం మన కర్తవ్యం, లక్ష్యమని పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు అధికంగా ఉన్నాయని, దీనికి ప్రధాన కారణం సరైన మైంటెనెన్స్ లేకపోవడమేనని పేర్కొంటూ తప్పనిసరిగా ట్రాన్స్‌ఫార్మర్ మైంటెనెన్స్ చేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడతాయని తెలిపారు. కార్మికులు పని చేసే సమయంలో అన్ని భద్రతా చర్యలు పాటించాలని, ఎల్‌సీ లు తీసుకున్నప్పుడు పనులు ప్రారంభించే ముందు తప్పన

ఎంపీ విపిఆర్ కు సాగర్ మిత్రల ధన్యవాదాలు

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : సాగర్ మిత్ర సమస్యలను కేంద్ర మంత్రి స్థాయిలో వివరించి పరిష్కారానికి ప్రయత్నిస్తున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కి తాము రుణపడి ఉంటామని ఏపీ సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు సభ్యులు అన్నారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఎంపీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తక్కువ జీతానికి పనిచేసే తమ సమస్యను ప్రస్తావించడం సంతోషమన్నారు. సాగర్ మిత్రల సేవలపై కేంద్ర మంత్రి కి వివరించారని, తమ సేవలను కొనసాగింపునకు ప్రయత్నాలు చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. తమకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.ఎంపీని కలిసిన వారిలో ఆవుల వాసు, ఏపీ సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, సభ్యులు స్వప్న, ఆశ్రిత, లక్ష్మి ఉన్నారు.

డైవర్షన్ పాలిటిక్స్‌కి కేరాఫ్ అడ్రస్ వైకాపా

- హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే వైకాపా ధ్యేయం

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త-విద్య : డైవర్షన్ పాలిటిక్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా వైకాపా నిలుస్తుందని ప్రభుత్వ విప్,తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో జనసేనపార్టీ నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.బోలిశెట్టి మాట్లాడుతు హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే వైకాపా పార్టీకి, ఆ పార్టీ అధినేత జగన్‌ల ధ్యేయమన్నారు. శాసన మండలిలోజరిగిన సంఘటలను అన్నీ ప్రజలు గమనిస్తున్నారని, ఆలయాలకు వెళ్లి దేవుళ్లలని కూడా రాజకీయాల్లోకి లాకువచ్చి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా హిందూ దర్మాన్ని అపహాసం చేస్తూ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు అర్థమైయ్యేలా తెలియజేయ్యాలన్నారు. లడ్డూ తయారీలో కల్తీ జరిగిందని ఒప్పుకుంటూనే రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇంత దుర్మార్గం చేసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు క్షమాపణలు చెప్పాలని వైకాపా డిమాండ్ చేయటం నీతిమాలిన రాజ కీయా లకు ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. నేడు తిరుపతికి వెళ్లి శ్రీవారిని దర్శించుకుని వస్తున్న సమ యం లో నెల్లూరు పార్లమెంట్ క్రీయాశీలక సభ్యత్వ నమెదుకు తనను ఇన్‌చార్జ్‌గా నియమించటం జరిగిం దని, క్రీయాశీలక సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే జిల్లా అగ్రగామిగా నిలువాలని కోరారు.జనసేనపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజ య్‌బాబు, నాయకులు నలిశెట్టి శ్రీధర్, అలహరి సుధాకర్, చప్పిడి శ్రీనివా సులురెడ్డి, కోలా విజయలక్ష్మీ, నాగరత్నం, సుందరరామిరెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను మండలిలో ప్రస్తావించాలంటూ వినతి

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త-విద్య : ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించాలని కోరూతు ఆదివారం నగరంలోని స్థానిక రాంజీ నగర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలంలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కి ఎపిటిఎఫ్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పిఆర్సీ అమలుకు కమిటీ ఏర్పాటు, ఐఆర్ ప్రకటించటం, పెండింగ్‌లో ఉన్న బకాయిల మంజూరు, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పెన్షన్ స్కీమ్ అమలు తదితర సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి తమకు న్యాయం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూనిపైడ్ ప్యామీలి సర్వే కి సహకరించండి

ఎంపిడిఓ ఎస్ రంతులయ్య

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యూనిపైడ్ ప్యామీలి సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ రంతులయ్య కోరారు. యూనిపైడ్ సర్వే ద్వారా సమగ్ర వివరాలను సేకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని చూస్తుందని ఆయన తెలిపారు. సర్వే సిబ్బంది ప్రజల వద్దకు సర్వే చేసేందుకు వచ్చినప్పుడు పూర్తి స్థాయిలో సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

అవెన్యూస్కూల్ నూతన అకడమిక్ బ్లాక్ ప్రారంభం

నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభా తవార్త-విద్య : నగరంలోని స్థానిక దర్గామిట్టలోని సిబిఎస్సీ అఫిలియేడెట్ పాఠశాల అయిన అవెన్యూస్ స్కూల్ నూతన అకడమిక్ బ్లాక్‌ను ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిధులుగా వ్యవ స్థాపకులు పొన్నవోలు దివ్యరెడ్డి, పెనుబల్లి రామకృష్ణ, పొన్నవోలు దీపక్‌రెడ్డి, పాఠశాల నిర్వహణ సభ్యులు కళాకృష్ణస్వామి, కృష్ణచైతన్య, పెనుబల్లి బాబునాయు డు,డాక్టర్ శ్వేత సంధ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 9 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉన్నతమైన , ఉత్తమమైన శిక్షణ ను ఇవ్వటం జరిగిందన్నారు. 2017లో స్థాపితం అయిన తమ సంస్థ సీనియర్ సెంకడ్ గ్రేడ్ వరకు విద్యార్థులకు సేవలు అందిస్తుందన్నారు. మరింత ఉన్నతమైన విద్యావిధానాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నూతన భవనాన్ని ప్రారంబిచటం సంతోషంగా ఉందన్నారు. మౌళిక వసతులను మెరుగు పరచటంతోపాటూ రోబోటిక్స్ , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కోసం ప్రత్యేక ల్యాబ్స్, కేంద్రీకృత ఎయిర్ కండీషన్, లైబ్రెరీ, ల్యాబ్స్‌కి ప్రత్యేక గదులు కేటాయించటం జరిగిందన్నారు. ఈ నూతన ప్రాంగణాన్ని ప్రారంభించటంతో తాము విద్యార్థులకు మరింత ఉన్నతమైన విద్యను అందించే క్రమంలో ముందు వసుంసలో ఉంటామన్నారు.ఈ కార్యక్రంలో సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి

చిల్లకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం బ్రిటిష్ వారి మీద తిరుగుబాటు చేసి వారి దురాగతాలను అడ్డుకున్న ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వర్ధంతి కార్యక్రమాన్ని పాలిచర్ల వారి పాలెం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యాంజలి 2.0లో భాగంగా సమాజంలోని దాతలను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్ఎంసి చైర్మన్ షకీలా పేర్కొన్నారు. సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధి దేశి రెడ్డి ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి దురాగతాలను ఎదుర్కొంటూ, భారతీయుల స్వేచ్ఛ స్వతంత్రాల కోసం విరోచితంగా పోరాడి తెల్లవారి గుండెల్లో గుబులు పుట్టించి భారతదేశ స్వాతంత్రానికి తొలి అడుగు వేసిన మొదటి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ సింహారెడ్డి గారని 1847 ఫిబ్రవరి 22న బ్రిటిష్ వారు నరసింహారెడ్డి తలను కోట గుమ్మానికి 30 సంవత్సరాల పాటు వేలాడదీసారని, నరసింహారెడ్డి గారి వీరత్వం దేశభక్తి భారతీయులకు స్ఫూర్తిదాయకం అని 1857 తిరుగుబాటు కు 10 సంవత్సరాల ముందు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్ళ మీద తిరుగుబడ్డ విప్లవ యోధుడని నరసింహారెడ్డి జీవిత చరిత్ర వివరించారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన జి. గౌతమ్, కుందన్ రోహంత్, ఎన్ తరుణి, కే, మధుప్రియ, పి యశ్విత లకు మెడల్స్, బహుమతులను అందజేయడం జరిగింది. మొదట ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రఒటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వి. శ్రీనివాసులు, పాఠశాల అభివృద్ధిలో సహకరించిన దాత వెలగపూడి సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

జంప్ రోప్ వంటి కళలు క్రీడలకు చాలా అవసరం

కావలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: జంప్ రోప్ వంటి కళలు క్రీడలకు చాలా అవసరం అని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు తెలియజేశారు. 6 సీనియర్ జంప్ రోప్ ఇంటర్ డిస్టిక్ పోటీలు కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు రాష్ట్ర సెక్రెటరీ సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ సాంబశి వరావు, జాయింట్ సెక్రెటరీ అనిల్ పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా డిబిఎస్ ఇంజనీర్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు పాల్గొని మాట్లాడారు క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు మహారాష్ట్రలో ఈనెల 25,26 తేదీలలో జరగబోయే నేషనల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి. రావు, జంప్ రోప్ ఆర్గనైజర్ సెక్రెటరీ దామోదర్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆగని చికెన్ వేస్ట్ రవాణా

- చోద్యం చూస్తున్న మత్స్యశాఖ

కోవూరు ఫిబ్రవరి22ప్రభాతవార్త : ఒక వైపు పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న చికెన్ వేస్ట్‌తో కోవూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా చేపల పెంపకం చేయకూడదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా పోలీసు, మత్స్యశాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి గట్టిగా చెప్పినా ఈ చికెన్ వేస్ట్ రవాణా మాత్రం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ చికెన్ వేస్ట్ వాహనాలు ప్రతి ఆదివారం చికెన్ అమ్ముతున్న దుకాణాల వద్దకు వచ్చి డబ్బులు కట్టి డ్రమ్ముల్లో తీసుకువెళ్తున్నా మత్స్యశాఖ అధికారుల్లో మాత్రం ఎటువంటి స్పందన లేదు. కోవూరు పరిధిలోని కొత్తూరు, గుమ్మలదిబ్బ తదితర ప్రాంతాల్లో ఈ చికెన్ వేస్ట్‌తో చేపల పెంపకం నిరాటంకంగా కొనసాగుతున్నా విషయం తెలిసినా మత్స్యశాఖ అధికారులు వీటిపై దృష్టి సారించడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ చికెన్ వేస్ట్ ద్వారా పెంచిన చేపలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని ఒక వైపు వైద్యులు చెప్తున్నా ఈ చేపల పెంపకం మాత్రం ఈ ప్రాంతాల్లో నిరాటంకంగా కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో నిషేదించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తెలుగుభాషా సేవా పురస్కారం అందుకున్న చీదరాల చెన్నయ్య

బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభ నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు తెలుగు బాషా సేవా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సినిదర్శకులు డాక్టర్ నిట్టాల గోపాలకృష్ణ మాట్లాడుతు తెలుగుబాషా అభివృద్ధి కోసం డాక్టర్ చీదరాల చెన్నయ్య గత 20 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తు ఉండడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు.నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాళెం పెనుబల్లి గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేయుచున్న రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య చేస్తున్న సాహిత్య,సామాజిక సేవలను ప్రశంసిస్తు తెలుగుబాషా ప్రతిభా పురస్కారం అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు కె.మురళీ మోహన్‌రాజు,డాక్టర్ రాధకుసుమ, కవులు,రచయితలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మించారు..వదిలేశారు

-లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగం

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం

కొడవలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ని మూలకట్ట సంఘంలో లక్షల రూపాయాలు వెచ్చించి నిర్మించిన అంగన్‌వాడీ భవనం నిరుపయోగంగా మారింది. 2017లో నిర్మించిన భవనం నేటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్య స్తంగా తయా రైంది. అంగన్ వాడి కేంద్రాలు కొన్ని అద్దెభవనాల్లో ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను గ్రామంలో ఎక్కడ నిర్మిస్తే సౌకర్యంగా ఉంటుందో తెలుసుకోకుండా మండలస్థాయి అధికారులు ఇష్టానుసారంగా వ్యవ హరించడంతో అంగన్‌వాడీ కేంద్రాలు అధ్వానస్థితికి చేరుకున్నాయి. కొడవలూరు గ్రామంలో ఉన్న ఒక్కొక్క భవనానికి రూ.7లక్షలు వెచ్చించి పక్కాభవనాలు నిర్మించారు. ఈ భవనాలు నిర్మించి 7 సంవత్సరాలు దాటినా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో అ భవనంలో ఏకంగా కొందరు మద్యం బాబులు నిలయంగా మార్చుకున్నారు.ఈ భవనాలు కూడ మరెక్కడో లేదు. స్వయానా మండల కేంద్రంలోని ఉన్నవి. ఇప్ప టికైనా అధికారులు స్పందించి వెంటనే ఆ భవనాన్ని ప్రారంభించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నా రు.మాకు అప్పగించలేదు- నిర్మల, అంగన్ వాడీ సూపర్‌వైజర్ మూల కట్ట సంఘంలో నిర్మించిన భవనం మాకు అధికారికంగా అప్పగించలేదు. అందుకే అ భవనాల్లో నిర్వాహణ కొనసాగించడం లేదు. సీడీపీఓ శారద ను వివరణ కోరగా అంగన్ వాడీ భవనం నిర్మాణ పనులు చేసిన వారితో పూర్తి వివరాలు సేకరించి పై అధికారులకు తెలిపి భవనంకు నూతన ఏర్పాట్లు, మరమ్మతులు చేసి భవనాలను ఉపయోగంలోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

స్థానికులకు పని కల్పించమంటే అసత్య ఆరోపణలు చేయటం దారుణం

వెంకటాచలం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త స్థానికుల భూములను ఎన్సీఈఆర్టీకి కేటాయిస్తే అందులో స్థానికులకు పని కనిపించాలని ప్రశ్నిస్తే దాన్ని వైసిపి నాయకులు రాజకీయం చేయటం ఏమిటని టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. మండలంలోని చవట పాలెం సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెద్దలు వెంకయ్య నాయుడు సొంత గ్రామం అయినా చవటపాలెం పరిధిలో ఎన్సీ ఈఆర్టీని తీసుకుని వచ్చారు. భూములు ఇచ్చిన గ్రామస్తులు అందులో పని కల్పించాలని నిరుద్యోగ యువతకు పని కల్పించాలని అక్కడున్న కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే దాన్ని వైసిపి నాయకులు రాద్ధాంతం చేయటం దారుణం అన్నారు. గ్రామంలో 30 ట్రాక్టర్లు ఉన్న బయట ట్రాక్టర్లు వచ్చి ఇక్కడ పనులు చేయటం ఏమిటని మా ట్రాక్టర్లతో పని కనిపించాలని అడిగామన్నారు. చౌటపాలెంలో జరిగే పనులపై కడప వైసీపీ నాయకులు పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. చోట పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా ఏరియా వైద్యశాల సేవలు

కావలి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : ప్రైవేట్ హాస్పిట ల్స్‌కు ధీటుగా కావలి ఏరియా వైద్యశాల సేవలం దిస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వైద్యులను, సిబ్బందిని ప్రసంశించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిఎం నారా చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ఆసుపత్రి లో పరిశుభ్రత, వైద్య సేవలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో స్థానిక ఏరియా వైద్యశాలను ఎమ్మెల్యే తనఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని పడక గదులు, వార్డులు, టాయిలెట్లు,, ల్యాబ్‌లు, శానిటేషన్ వ్యవస్థ ఇతర మౌళిక వసతులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి ప్రభుత్వ ఆసుపత్రి 100పడకల సామర్థ్యంతో పనిచేస్తూ రోఉకు సుమారు 450మంది ఆవుట్ పేషెంట్లకు వైద్యసేవలు అందిస్తున్నదని తెలిపారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబందించిన వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు డాక్టర్లను నియమించేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. ఆసుపత్రి భవనంలో కొన్ని చోట్ల మరమ్మత్తులు అవసరమని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా శానిటేషన్ వ్యవస్థను, ఎలక్ట్రికల్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్చురీ రూమ్ వద్ద ఫ్రీజర్లు లేకపోవడం వల్ల మృతదేహాల సంరక్షణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకొని త్వరలోనే ఫ్రీజర్లు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఆలాగే షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చేఅద్దె ఆదాయాన్ని ఆసుపత్రి అభివృద్ధి పనులకు వినియోగించాలని పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యుడు బీదామస్తాన్‌రావు అందించిన రూ.44లోల నిధులతో ఆపరేషన్ థియో టర్‌కు అవసరమైన ఆధునిక పరికరాలు, ఆపరేషన్ ఛైర్స్, లైట్లు కొనుగోలు ప్రక్రియలో ఉన్నాయని తెలి పారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యాక అతి త్వరలోనే ఆ పరికరాలు ఆసుపత్రికి అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. దాతలు ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ మరమ్మత్తులు చేసి, డ్యామేజ్ అయిన పైపలైన్లను సరిచేసి రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మన కావలి ప్రభుత్వ ఆసుపత్రి పేదల కోసం ఉన్న దేవాలయం లాంటిదని అందరం కలసి దీనిని కాపాడుకొని మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మెడికల్ సూపర్‌డెంట్ డాక్టర్ ఉషబాల, ఆర్ఎంఓ డాక్టర్ ప్రమీల ఆసుపత్రి అధికారులు, వైద్యసిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మార్చి 4న చీరల పంపిణీ కార్యక్రమం

గూడూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ గత పదహారు సంవత్సరాల నుండి రంజాన్ మాసంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తూ వస్తున్నామని, ఇది 17వ సంవత్సరం అని అన్నారు. ఈ సంవత్సరం కూడా 1000 మందికి నిరుపేద మహిళలకు గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల వారికి అందజేయనున్నామని అందులో భాగంగా మార్చి నెల 4వ తేది బుధవారం గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ నందు ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని కావున గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉండేటటువంటి నిరుపేద మహిళలు ఉదయం 8 గంటలకు షాదీ మంజిల్ వద్దకు వచ్చి టోకెన్లు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామని ఇప్పటికే టోకెన్ల పంపిణీ ప్రక్రియ మొదలయిందని ఎం ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూం తెలిపారు. ఈ అవకాశాన్ని అవసరమైన వారు ఉపయోగించు కోవలసిందిగా కోరారు.

జాతీయ రహదారిపై చికెన్ వ్యర్థాలు

- చెరువులో సంచులతో నింపి పారవేసిన చికెన్ వ్యర్థాలు
- ఎక్కడంటే అక్కడే చికెన్ వ్యర్థాలు
- జాతీయ రహదారి పైన, చెరువులో కోడి వ్యర్థాలు
- కుళ్ళిన వ్యర్థాల దుర్వాసనతో ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు
- కోడి వ్యర్థాల కోసం వీధి కుక్కల స్వైర విహారం
- పొంచి ఉన్న వ్యాధుల ముప్పు

ఉదయగిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి పట్ట ణాన్ని ఆనుకొని ఉన్న జాతీయ రహ దారిపై పెద్ద చెరువులో కుళ్ళిన కోడి వ్యర్థాల దుర్గంధం దుర్వాసన ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. బస్టాండ్ నుంచి గండిపాలెం వెళ్లే రూట్‌లో చెంచురామయ్య సర్కిల్ వద్ద జాతీయ రహదారిపైనే కోడి వ్యర్థాలను పారవేసున్నారు. కుళ్ళిన కోడి వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన వల్ల ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చికెన్ సెంటర్లలోని వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా తెచ్చి రహదారి మార్జిన్‌పైన, పెద్ద చెరువులో పారబోస్తున్నారు జాతీయ రహదారిపై చెంచురామయ్య సర్కిల్ వద్ద నుంచి పట్టణ వాసులు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు. ఈ దుర్వాసనను భరించలేక వాకింగ్ మానుకున్నారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు కూడా కంపును భరించలేకపోతున్నామని వార్త విలేకరి వద్ద వాపోయారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి చికెన్ వ్యర్థాలను తిన్న వరకు తిని కొన్ని వ్యర్థాలను రహదారిపైకి లాక్కొని వస్తున్నాయి. కుళ్ళిన వ్యర్థాల దుర్వాసన, కాట్లాడుకుంటూ రోడ్డు మీదకు వస్తున్న కుక్కల భయం కూడా వాహన చోధకులను, ప్రజలను భయకంపితులను చేస్తోంది. పట్టణాన్ని ఆనుకొని ఉన్న పెద్ద చెరువులో నీళ్లు లేనప్పుడు మొత్తం చికెన్ వ్యర్థాలను గోనె సంచులతో తీసుకువచ్చి చెరువును నింపేశారు. మొన్నటి వర్షాలకు చెరువులోకి నీరు రావడంతో చికెన్ వ్యర్థాలు నీటితో కలిసి కుళ్ళిపోయి దుర్వాసన కొన్ని మీటర్ల వరకు వెదజల్లుతోంది. పైగా చెరువులో చేపలు కూడా పెంచుకున్నారు. వ్యర్థాలు నేరుగా నీటిలో చేరడం వలన నీటి కాలుష్యం కూడా ఏర్పడుతోంది. ఈ నీటినే పట్టణ వాసులు అవసరాలకు ఉపయోగిస్తున్నారు. చెరువు కింద 200 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. చికెన్ వ్యర్థాలతో కలిసిపోయిన నీటిని పొలాలకు పారించేటప్పుడు రైతులకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. చికెన్ వ్యర్థాల వల్ల సాల్వో నెల్ల, ఈ-కోలి వంటి బ్యాక్టీరియాలు వ్యాప్తి చెంది రైతులకు ఆరోగ్యానికి హానీ కలిగించే అవకాశం ఉంది. పర్యావరణానికి కూడా తీవ్ర హాని కలుగుతుంది. చికెన్ వ్యర్థాలను పారవేసేందుకు ఉదయగిరి పట్టణం చుట్టు పక్కల ప్రత్యామ్నాయ మార్గాలు చాలానే ఉన్నాయి. అయినా జన సంచారాల మధ్య జాతీయ రహదారిపై చెరువులలో పారవేస్తున్నారు. చికెన్ వ్యర్థాలను రోడ్ల పక్కన చెరువులలో పడేయడం చట్టరీత్యా నేరం. తరచుగా చెంచు రామయ్య సర్కిల్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, చెకింగ్‌లు నిర్వహించే పోలీసులకు చికెన్ వ్యర్థాలు కనిపిస్తున్నా దుర్వాసన ముక్కుపుటాలు అదరగొడుతున్నా సంబంధిత కారకులపై చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ప్రజలు అనుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి ప్రజల ఆరోగ్యానికి హానీ కలిగించే నిషేధిత చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారిని.. ఎక్కడపడితే అక్కడ పారవేసేవారని పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

వివాహ కార్యక్రమంలో ప్రముఖులు

**నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్